విదేశీ వ్యాపారములో వస్తువులు ఇచ్చి పుచ్చుకొనే పద్ధతి ప్రవేశపెట్టడానికి ఒప్పుకోవడం జరిగినదని సమీక్ష తెలియచేస్తుంది.

వంద కొత్త కంపెనీల నమోదు

జూనునెల వివరాలు

న్యూఢిల్లీ, జూలై 26

జూన్ నెలలో ఈ దేశములో వివిధ రాష్ట్రాలలో మొత్తం వంద కొత్త కంపెనీలు రిజిస్టర్ చేయబడినాయి. వీటిలో 99 కంపెనీలకు జాబితాలు పరిమితము చేయడము, ఒక కంపెనీ "గ్యారంటీ" పరిమితం చేయడము జరిగినది.

జూన్ నెలలో ఆరు పెద్ద కంపెనీలు రిజిస్టర్ చేయబడినాయి వీటిలో మూడు పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలు ఈ మూడు కంపెనీలు జనరల్ స్టాక్ నిధి రెండు యున్నాయి. వీటిలో ఒక్కొక్క దాని పెట్టుబడి 50 లక్షలు మిగిలిన మూడు కంపెనీలు ప్రైవేటు లిమిటెడ్ కంపెనీలు అంధ్రప్రదేశ్, పంజాబ్, ఢిల్లీలో ఈ మూడు కంపెనీలు ఒకోటి రూపాయలు, 50 లక్షల రూపాయలు, ఏడు కోట్ల రూపాయలు పెట్టుబడి డబ్బుతో రిజిస్టర్ చేయబడినాయి.

యు. ఎస్. మరణాంతపై పద్ధతాలు హెచ్చింపు

వాష

ప్రకటన

హైదరాబాద్ పాత మలక్‌పేట "ఆనమాయ విలాస్" యింటి నెం. 13-2-911 గల నివాసి శ్రీ కె. విశ్వనాథం తండ్రిపేరు కె. సుబ్రహ్మణ్యం హైదరాబాద్ మలక్‌పేట పులేహాన్ కాలనీలో, ఆరబిజాన్, రెంచల్ గూడ ప్లాటు నెంబరు 243 లోని భాగమును దిగువ సంతకం చేసినవారికి అమ్మునుటకు నిశ్చయించుకొని బయానా కూడ తీసుకొనియున్నారు. కావున పైన పేర్కొనబడిన ఆస్తికి ఎవరికైన వివిధమైన హక్కు, ఆక్షేపణలు వుండే యెడల అట్టివారు ప్రకటన తేది నుండి నాలుగు నెలల లోపు మమ అభ్యంతరములను లిఖితపూర్వకంగా దిగువ వారికి అందజేయవలెను లేదా యెడల అమ్మునట్టి రిజిస్టరీ పూర్తి చేయబడును. తర్వాత ఎట్టి అభ్యంతరములు అంగీకరించబడవు.

ఇట్లు

వి. స్వామిరావు

ఇంటి నెం. 74 (ఎస్ ఆర్ టి)

ఎల్. బి. జి. హౌస్,

మలక్‌పేట, హైదరాబాద్.

సెంట్రల్ రైల్వే
టెండర్ నోటీస్

నెం. టివై/1 తేది 28-7-66

రైళ్లలో 58 పెద్ద అన్‌రిజర్వ్‌డ్ ఆపరేటింగ్ థియేటర్ కు వర్కింగ్ లైటింగ్ ప్లాంట్ సప్లయి, నిర్మాణం చేయుట సప్లయి డివిజనల్ మూవింగ్ కాంటెంట్ (ఎలక్ట్రికల్) సెంట్రల్ రైల్వే బొంబాయి వి. టి. చే సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

టెండర్ డాక్యుమెంట్లు, డివిజనల్ మూవింగ్ కాంటెంట్ కార్యాలయము (ఎలక్ట్రికల్) సెంట్రల్ రైల్వే బొంబాయి వి. టి. (చీఫ్ ఆపరేటింగ్ సూపరింటెండెంట్ కార్యాలయంలో వున్నట్టి) మొదటి అంతస్తు ఎకౌంట్స్ బిల్డింగ్, వి. టి. బొంబాయి నుండి వాపసుచేయనట్టి పైకం వగైరా లేదా మనియార్డరు ద్వారా రు.5/- చెల్లించి వారాంతములలో ఉ॥ 10-00 నుండి సా॥ 2-30 వరకు పొందవచ్చును.

టెండర్లు 19-8-66 సా॥ 3-00 గం. వరకు అంగీకరింపబడి, అదేరోజు సా॥ 3-05 లకు తెరువబడును.

సెంట్రల్ రైల్వే వేలం ప్రకటన

భారతాధ్యక్షుని తరపున, సికింద్రాబాద్ సెంట్రల్ రైల్వే క్లెయిమ్స్ సూపరింటెండెంట్ సూచనల ప్రకారం

సికింద్రాబాద్ గుడ్స్ ఆఫీసు యు. జి. పి. ఓ. సోటేసు బోర్డుపై ప్రకటించిన జాబితా ప్రకారం సికింద్రాబాద్ యు. జి. పి. ఓ. గుడ్స్ ఆఫీసులో అవసరముగాను, నడపించకుండాను వున్నట్టి వస్తువులు ఇండియన్ రైల్వేల చట్టం 55, 56 సెక్షన్ల ప్రకారం 9.8.1966 మంగళవారం ఉ॥ 1-0 గం॥ బహిరంగ వేలంద్వారా అమ్మబడును వేలంకు పుచబడిన వస్తువుల వివరాలు, రకం సరైనవని రుజువుచేయుటకు పాలకవర్గం బాధ్యతవహించదు మరియు వేలమునకు గల వస్తువుల నిలవివేసే హక్కు కలిగియున్నది. అమ్మకమునకు గల వస్తువుల 8.8.66 సోమవారం ఉ॥ 11-0 నుండి 1-0 గం॥ సా॥ 2-0 నుండి 5-0 గం॥ మధ్య తనిఖీ చేసుకోవచ్చును. అమ్మకం నియమనిబంధనలకై సంప్రదించండి.

మెసర్స్: జె. మూసా అండ్ సన్స్

పబ్లిక్, గవర్నమెంట్, సెంట్రల్ రైల్వే, లక్షనీర్స్.

దివాన్ దేవిడి, హైదరాబాద్-ఆంధ్ర.

గ్రామ్స్: లక్షనీర్స్ ఫోన్: 44111

శస్త్ర చికిత్స లేకుండా 24 గంటలలో
విశ్రాంతి పొందగలరు

ఒక వేళ మీరు చిన్నతనములో రెండుగా తిరిగినను, లేక వయస్సు బాటిన కారణముగా, అలసినట్లుగాను మరియు అనేకవిధములుగా సాధారణమైన మందగింపు తీసుకొనుట వలన లేదా ము వయసు కాక విసుగు చెందిన యెడల ఈ దివిమే ప్రఖ్యాతి గాంచిన

డా॥ రాయ్ (గవర్నమెంట్ రిజిస్టర్డు) నెర్వస్‌టానిక్ కాక విధములైన గవర్నరోగములు లను నయముచేసిన వారిని కలసి కొని పోగొట్టబడిన శక్తిని, ఆరోగ్యమును యౌవనమును, మరల పొందగలరు తమ జీవితమును, సుఖవంతము చేసుకొనగలరు.

వయస్సుల యొక్క అలసటకు సంబంధించిన కాక, విద్యుచ్ఛక్తి యంత్రముల వలన కూడ కాగుచేయబడినను. దీని వలన అతిత్వరలో విశ్రాంతి పొందగలరు.

సంప్రదించు సమయము— ఉ॥ 8 గం॥ నుండి 1 గం. సా॥ 4 గం॥ నుండి 8-30 గం॥

రాయ్ మెడికల్ హాల్

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ రోడ్, మోహన్ టాకీసు సమీపమున

సికింద్రాబాద్.

ప్రజాస్వామ్యం-దౌర్జన్యం
పరస్పర విరుద్ధాలు

ప్రజలు హింసాచర్యలకు పూనుకోవద్దని రాష్ట్రపతి విజ్ఞప్తి

మైసూర్, జులై 26

రాష్ట్రములో ప్రబలిన దౌర్జన్య చర్యల్ని ఖండిస్తూ, దౌర్జన్యం చర్యలు దేశానికి కళంకాన్ని ఆపాదిస్తాయని మైసూరు విశ్వవిద్యాలయం స్వర్ణోత్సవాలకు ప్రారంభోపన్యాసం చేస్తూ రాష్ట్రపతి డా. రాధాకృష్ణన్ అన్నారు. ఈ విశ్వ విద్యాలయంలో డా. రాధాకృష్ణన్ గతంలో తత్వశాస్త్రంలో ఆచార్యులుగా పని చేశారు.

ప్రజలు కొన్ని విధులను, నియమాలను పరిపాలనలను పాటించాలని, కనీసం స్వాన్ని అయినా కాపాడాలని, ప్రజాస్వామ్యం దౌర్జన్యం పరస్పరం కలియని అన్నారు. హైదరాబాదు.

ప్రస్తుత క్లిష్ట పరిస్థితిలో కీలకమైన విదేశీయులు తెలుపుటకే ప్రయత్నము చేయాలని అయన చెప్పారు.

సమస్త సాంఘిక రాజకీయ రంగాలలో ప్రజల వయోధిక పరిపక్వత పరిస్థితిలో వుంది. జాతీయమయిన ఆస్తిని గ్రామాల దరిని. ఘాతుక చర్యలతో జాతీయమయిన ఆస్తిని నష్ట పరచి లేశాలకున్న మంచి పేరును కళంకపరుస్తున్నారని అయన వెల్లడించారు.

ఘాతుకచర్యలు, ప్రజలలో తిరుగుబాటుకు, హత్యలకు, నేరాలకు దారి తీస్తాయి. విద్యార్థులు వీటి అధిగమించి పనిచేయవలసి వారిలో జ్ఞానం వివేకం. వ్యాయామ అభివృద్ధిస్తాయి. శాంతి సామరస్యాలతో భేదాభిప్రాయాలను పరిష్కరించుకోవలసి కాని దౌర్జన్య చర్యలతో కాదని రాష్ట్రపతి శ్రీ రాధాకృష్ణన్ యూనివర్సిటీ విద్యార్థులకు ప్రబోధించారు.

అనంతరం ఇర్కుడి అఖిల భారత శాస్త్రీయ జాతీయ సంస్థకు రాష్ట్రపతి శంకుస్థాపన చేశారు.

కృష్ణ సూర్యనారాయణ

[illegible] హైదరాబాదు, జులై 26

ఉలవలు	77	78
బెల్లము	65	60
తాయిదలు	65	67
కందులు కె	90	94
,, ఎ.	85	88
పెళ్ళు	105	108
మినుములు	108	118
శనగలు	143	146
గోధుమలు బ్రి	1 0	150
,, పర్పతి	140	145
,, ఎర్రగ	120	122
,, నల్లలు	125	135
పత్తిగింజలు	78	82
మినుపప్పు	1 4	150
పెసరపప్పు	139	145
కందిపప్పు పె.	121	124
,, చి	110	115
శనగపప్పు	118	129
ఆవాలు	180	185
మిర్చి	500	510
ఉల్లిపాయలు	35	45
చింతపండు కొ.	125	165
నువ్వులు	280	285
కుసుమలు	184	189
ఆముదాలు	14	150
ధనియాలు	265	290
ఎల్లిపాయలు	800	880
పసుపు గోలా	1 0	1 2
,, కాడి	95	125

సోవియట్ దేశం సాధించిన పరగతి

భారత దేశానికి పోల్చరాని కారణమని శ్రీ కామరాజ్ ప్రకటన

దుర్గాపూర్, జులై 26

సోవియట్ యూనియన్ ముఖ్యముగా సోవియట్ మధ్య ఆసియా సాధిస్తున్న ప్రగతి భారత దేశము శీఘ్రగా అభివృద్ధితో పరిస్తున్నదని కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కామరాజ్ తెలిపారు.

తమిళనాడు పార్లమెంటు సభ్యుల గౌరవార్థం ఇచ్చిన విందులో ప్రసంగిస్తూ శ్రీ కామరాజ్ క్లుప్తంగా కేవలం తరువాత సోవియట్ యూనియన్ గొప్ప అభివృద్ధిని సాధించిందన్నారు. ఈ అభివృద్ధికి మీ దేశ ప్రజల త్యాగాలు, శ్రమ ఎంతో అవసరమైనదన్నారు. మిమ్మల్ని చూస్తూఉంటే మాకు ఉత్సాహం కలిగిస్తుందన్నారని అయన వెల్లడించారు.

భారత దేశం గూడా ఇదేవిధముగా అభివృద్ధి పథి చగలదన్న విశ్వాసం వర్ధిస్తుదన్నారు మా అభివృద్ధికి మీ ప్లానింగ్ మార్గదర్శనం కాగలదని అన్నారు.

నల్లగొండ జిల్లా పరిషత్
సర్వసభ్య సమావేశం

నల్లగొండ జులై 26

అధ్యక్షులు శ్రీ లక్ష్మీనరసింహారెడ్డి అధ్యక్షతన నల్లగొండ జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది.

అఖిల భారత సాంకేతిక విద్యా మండలి సిఫార్సులు

న్యూఢిల్లీ, జులై 26

సాంకేతిక సంస్థలు పరిశ్రమల మధ్య సత్సంబంధాలను పెంపొందించడం ద్వారా సిబ్బంది పరస్పర వినిమయ పథకం ద్వారా పరిశ్రమలకు సలహా ఇవ్వడంలో అధ్యాపకులను ప్రోత్సహించడము ద్వారా బోధనా ప్రమాణాలను మెరుగు పరచాలని అఖిలభారత సాంకేతిక విద్యా మండలి సిఫార్సు చేసింది.

కేంద్ర విద్యామంత్రి శ్రీ యం. సి. చాగ్లా అధ్యక్షతన ఈ మండలి సమావేశము బుధవారం జరిగింది. ఉన్నత విద్యార్హతలుగల అధ్యాపకులు తమ కాలంలో కొంత భాగాన్ని పరిశ్రమల శాలాలకు సమస్యల పరిష్కారానికి వినియోగించాలని పరిశ్రమలో పనిచేస్తున్న విశేషానుభవజ్ఞులయిన ఇంజినీర్లు సాంకేతిక విద్యా సంస్థలకు వెళ్ళి అవసరమైన సలహాలివ్వాలి.

సాంకేతిక విద్య విషయంలో పరిశోధనలు, విస్తరణకృషి అతి ముఖ్యమనీ, ఈ విషయాన్ని పరిశీలించడానికి ఒక ప్రత్యేక సంఘాన్ని నెలకొల్పాలనీ ఈ మండలి సిఫార్సు చేసింది.

సాంకేతికవిద్యకు సంబంధించిన సమస్యలను పరిశీలించి విద్యా ప్రమాణాల మెరుగుదలకు చర్యలను సూచించడానికి విద్యావేత్తలూ పారిశ్రామికులతో కూడిన ఏడుగురు సభ్యుల సంఘాన్ని నెలకొల్పడానికి ఈ మండలి నిర్ణయించింది.

చతుర్థ ప్రణాళికలో ఎంజినీరింగు కంటోయి ఇంజినీరింగులకు సంబంధించిన డిగ్రీ కోర్సులలో 60 సీట్లు కేటాయించడానికి డిప్లొమా కోర్సులలో అదనముగా 1470 సీట్లు కేటాయించడానికి ప్రణాళిక రచనా సంఘము అంగీకరించింది. విద్యావిషయాల విచారణ సంఘం ప్రత్యేకముగా పరిశీలించడానికి మరో ఏడుగురు సభ్యులతో మరొక సంఘాన్ని నియమించడానికి నిర్ణయించారు. సాంకేతిక విద్యా రంగాలతో సహా అవసరమైన పాఠ్య రంగాలను సమరించడానికి జాతీయ గ్రంథ ప్రచురణ మండలిని నెలకొల్పాలన్న పథకానికి ఈ మండలి హర్షము తెలియజేసింది.

ఇంజినీరింగు సాంకేతిక విద్యా శాస్త్రాలలో పట్టభద్రులయిన వారూ, డిప్లొమాదార్లూ, పరిశ్రమలలో 18 నెలల నుండి 24 నెలల వరకు ఉమేదవారి శిక్షణ పట్టాన్ని నడపించాలని ఈ మండలి సిఫార్సుచేసింది. ఇందుకు రాష్ట్రాలకు చెందిన విద్యార్థుల కోసం కొన్ని సీట్లను కేటాయించి, వారికి విద్యార్థి వేతనాలు కూడా ఇవ్వాలని ఈ మండలి సిఫార్సు చేసింది.

ఇంజినీరింగులో డిప్లొమా లుగలవారు డిగ్రీలు పొందడానికి గాను పరిమితమయిన సంఖ్యలో వారికి సౌకర్యాలు కల్పించాలని ఈ మండలి అభిప్రాయపడింది.

పరిశ్రమిక సమూహాల తయారీ సంస్థ నొకదానిని లోనాయిలో నెలకొల్పడానికి ఈ మండలి నిర్ణయించింది.

చండీగఢ్‌లోని పంజాబ్ ఇంజినీరింగు కళాశాలలో పైమూడు ఇంజినీరింగు శాఖలలో పరిశోధనలు చేయడానికి ఈ మండలి అంగీకరించింది.

యు.ఎస్.లో గోధుమ నిల్వల తగ్గుదల

విదేశాలకు అధికంగా ఎగుమతులు కారణమట

వాషింగ్టన్, జులై 26

యు. ఎస్. వ్యవసాయశాఖ అంచనా ప్రకారం జులై 1 నాటికి గోధుమ నిల్వలు నెండు సంవత్సరాల క్రితం స్థాయికి పోయినవి. యునైటెడ్ స్టేట్స్ గోధుమ నిల్వలు ఇప్పుడు 683 మిలియన్ బుషెల్లు ఉన్నాయి. ఇది అధికారిక అంచనాకన్నా 14 మిలియన్ బుషెల్లు తక్కువ. ప్రతిసంవత్సరం కన్నా 282 మిలియన్ బుషెల్లు తక్కువగా ఈయేడు గోధుమ పంటలాభం సంభవించింది. గత సంవత్సరం భారత దేశములో వచ్చినట్టి కాటా పరిస్థితులు యూనిటు మరే దేశంలోనయినా సంభవించి ఇప్పుడున్న నిల్వలలో యు.ఎస్. గోధుమ నిల్వలు ప్రధానముగా తగ్గడానికగు కారణం భారత దేశానికి విస్తృతంగా గోధుమ సరఫరా చేయడమే.

ఈ ఘనత అమోదించడం జరిగింది. 1966 సంవత్సరపు 14వ తేదీ నే లోమ్మగల తపాలాబిళ్ళలు, ఆటుకర్మాత్మ బొమ్మలు చిత్రించిన మరో తపాలా బిళ్ళలు జారీచేయబడుతాయి. మరికొన్నింటి పైన మామిడిపండు, కాశ్మీర్ లోని దాల్ సరస్సు చేతితో తయారుచేసిన రెండు లోమ్మల కాలువ చిత్రాలు దేశములోని వృద్ధి కార్యక్రమాల విశదీకరించే చిత్రాలు ముద్రిస్తారు.

వ్యవసాయ విభాగంచే నెలసరి గోష్ఠి

ఆకాశవాణి విజయవాడ కేంద్రంలో ప్రారంభం

న్యూఢిల్లీ, జులై 25

రైతాంగానికి తగిన సలహాలిచ్చి తోడ్పడే దుకుగాను ఆకాశవాణి విజయవాడ కేంద్రంలో కొత్తగా ఏర్పాటు చేయబడిన వ్యవసాయశాఖ "కర్షక సదస్సు" అనే కొత్త కార్యక్రమాన్ని ప్రారంభించింది. వ్యవసాయక విషయాలపై జరిగే గోష్ఠి ఇదే ఈ కార్యక్రమం నెలకొకసారి ప్రసారము చేయబడుతుంది అభ్యుదయ దృక్పథం గల కర్షకులు, విస్తరణ కార్యక్రమాలలో పాల్గొనే నిపుణులు, యెక్కువ దిగుబడి చేసే మేలురకపు విత్తనాలను వినియోగించే కార్యక్రమాలలో అధికోత్సాహాన్ని ప్రదర్శించే ఇతర సంస్థల ప్రతి ధ్వని దీనిలో పాల్గొంటారు.

కర్షకుని ఇంటివద్దనే ఈ కార్యక్రమాన్ని రికార్డు చేస్తారు. రైతులను కష్టపెట్టకుండా సంతోషంగా గడుపుతూ వ్యవసాయంలో ప్రస్తుతం ఎదురౌతున్న సమస్యల గురించి చర్చించేందుకు వ్యవసాయ నిపుణులను వ్యవసాయ శాలలకు తీసుకు వెళ్ళడమే దీని లక్ష్యం.

అధిక దిగుబడి రేందుకుమేలురకపు విత్తనాల వినియోగ కార్యక్రమము పశ్చిమ గోదావరి జిల్లాలో జాడేపల్లి గూడెం అను పైళ్ళ దూరంలోనున్న పెద్దగ్రామంలో దీన్ని రికార్డు చేశారు. పెద్దగ్రామానికి చెందినట్టి అభ్యుదయ దృక్పథంగల రయితు విద్దరు విత్తనాల విషయాలు జాతీయ సంస్థ భారత ఆహార వ్యవహారాల సంస్థకు చెందిన అధికారి ప్రశ్నలు, ఆంధ్రప్రదేశ్‌లో ప్యాకేజి కార్యక్రమము అమలు పరచబడుతున్న జిల్లాల నుండి విస్తరణ కార్యక్రమాల నిపుణులు ఈ రేడియో గోష్ఠిలో పాల్గొన్నారు. పరిశోధన మొక్కజొన్న మొదలయిన వివిధ పంటలకు సంబంధించిన సమస్యలూ, అభివృద్ధి మొదలగు విషయాల గురించి వీరు చర్చించారు ఆకాశవాణి విజయవాడ కేంద్రంలో వ్యవసాయక విభాగానికి చెందిన విస్తరణ విషయాల అధికారి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

కాశీబాని, సంబాల్పూర్, పాట్నా రాయ్‌పూర్, విజయవాడ, పూనా, తిరుచిరాపల్లి, త్రిచూర్, జలంధర్, ఢిల్లీలలో ఆకాశవాణి కేంద్రాలలో జూలై 7వ తేదీన వ్యవసాయక విభాగాలు యేర్పాటు చేయబడినాయి. అదిగాకుండా మరో ఆరు వ్యవసాయక విభాగాలు యేర్పాటు చేయగల మనుకుంటున్నారు. పశ్చిమ బెంగాలు తక్కువగా ఈయేడు గోధుమ పంటలాభం సంభవించింది. గత సంవత్సరం భారత దేశములో వచ్చినట్టి కాటా పరిస్థితులు యాదవు మరో దేశంలోనయినా సంభవించ ఇప్పుడున్న నిల్వలలో యు.ఎస్. గోధుమ నిల్వలు ప్రధానముగా తగ్గడానికగు కారణం భారత దేశానికి విస్తృతంగా గోధుమ సరఫరా చేయడమే.

నాల్గవ పంచవర్ష ప్రణాళిక తుదిరూపం

వారం రోజుల్లో పూర్తికాగలదని అభిజ్ఞవర్గాల భావన

న్యూఢిల్లీ, జులై 26

నాల్గవ ప్రణాళికలో ప్రభుత్వరంగానికి 8వేల కోట్ల రూపాయలు కేటాయిస్తారు. ఇంకా పిలుపు పెంచే అవకాశాలు కూడా వున్నాయి.

ప్రణాళిక సంఘం మూడు గంటల పాటు నాల్గవ ప్రణాళిక పరిమాణం పై చర్చలు జరిపిన అనంతరము సభ్యులు నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తున్నది.

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి సమావేశానికి అధ్యక్షత వహించారు.

ప్రభుత్వ రంగానికి రు. 16,000 కోట్లు కేటాయించాలన్న ప్రాథమిక పథకం నాల్గవ ప్రణాళిక రూపాన్ని తిరుమని ప్రధాన సూచించాయి.

పొదుపరి అర్థికాభివృద్ధి అరుదాతం ఉండాలని అనుకున్నారు.

1,800 కోట్ల రూపాయలు అదనపు పన్నులూ, పొదుపువల్ల మిగిలిన డబ్బు ప్రభుత్వ రంగ పరిశ్రమ అర్జన నుండి సేకరించి పోగుచేయాలని నిర్ణయించారు.

రు. 4,800 కోట్ల విదేశీ సహాయం లభిస్తుందని అంచనా.

ప్రయివేటు రంగానికి ఎంత కేటాయించాలో ప్రణాళిక సంఘము చర్చించలేదు సుమారు ఏడువేల కోట్లు కేటాయించవచ్చు అనుకొంటున్నారు.

ప్రణాళిక వ్యయం రు. 21,500 22,500 కోట్లు పుండవచ్చని భావించబడుతున్నది

వ్యవసాయానికి రు. 2400 కోట్లు, నీటిపారుదల రు. 940 కోట్లు. విద్యుచ్ఛక్తికి రు 2080 కోట్లు పరిశ్రమలకు రు 3030 కోట్లు లఘుపరిశ్రమలకు రు. 87 కోట్లు పారిశ్రమికి వరకు రు. 2780 కోట్లు కేటాయించాలని ప్రణాళిక సంఘం భావించినట్లు తెలియవస్తున్నది

ఒక వారం రోజుల్లో ప్రణాళిక ముసాయిదా సిద్ధం చేసి పనిభారం పడుతున్నది

ప్రత్యేక తపాలాబిళ్ళలు
దేశంలో సాధారణ ఎన్నికల సందర్భంగా

న్యూఢిల్లీ, జులై 26

వచ్చేసంవత్సరం దేశంలో సార్వత్రిక సాధారణ ఎన్నికలు జరిగే సందర్భంగా ప్రత్యేక తపాలాబిళ్ళలు జారీ చేయవలసి దిగా తపాలా బిళ్ళలకు సంబంధించి శాఖతపాలా శాఖకు సలహా ఇవ్వవలసిందిగా సిఫార్సుచేసింది. నేడిచ్చుట జరిగిన ఈ సమావేశానికి కమ్యూనికేషన్సు, పార్లమెంటరీ వ్యవహారాలశాఖ హోయమంత్రి శ్రీ ఆర్. జగన్నాథరావు అధ్యక్షత వహించారు జాతీయ ఆదర్శాలు భారతసమైక్యతా సాధనకృషి ప్రతిబింబించే మరో రెండు ప్రత్యేక తపాలా బిళ్ళలు జారీచేయాలని కూడా ఈసంఘం సిఫార్సుచేసింది. శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి మొదటి వర్ధంతి ఉత్సవం సందర్భంగా ఆయన ఇచ్చిన "జైజవాన్" నినాదం విశాదం పొదుచున్నదని ప్రత్యేకతపాలాబిళ్ళలు జారీచెయ్యాలని, 1967 మే నెల 1వ తేదీన బాంగ్లాదేశ్ రాష్ట్రం కొత్తగా ఏర్పాటుకానున్న సందర్భంగా కూడా ప్రత్యేక తపాలాబిళ్ళలు జారీచెయ్యాలని ఈ సంఘ ఈసమావేశంలో సిఫార్సు చేసింది.

పాత తపాలాబిళ్ళల పథకానికి స్థానే కొత్త పథకాలను కూడా

5వ మహత్తర వారం

(కొత్త ప్రింటు)

అంజలి-సికింద్రాబాద్

ఆటలు 1-45, 5-45, 9-30

అంజలి

అపరల్ థియేటర్, సికింద్రాబాద్

ఫోన్: 74815

ప్రతి రోజు

ఉ॥ 10-15 కు

ప్రత్యేక ఆట

దేవాంతకుడు

(కొత్త ప్రింటు) (తెలుగు)

కా॥ ఎన్. టి. రామారావు,

కృష్ణకుమారి.

దర్శకత్వం: సి. పుల్లయ్య

రీళ్లు: 50 పైచిలుకు,

రు. 1/- 1-40, 1-80.

17వ మహత్తర వారం

శ్రీ కరణ్ ప్రొడక్షన్స్:

అగ్గిబరాటా

(తెలుగు)

నిర్మాత, దర్శకుడు:

బి. విఠలాచార్య

కా॥ ఎన్. టి. రామారావు, కాంత్రి, జగ్గయ్య, రమణారెడ్డి, రామదాస్ (కొత్త పటుడు), మధుమాలా (కొత్త నటుడు).

రీగల్-హైదరాబాద్

ఆటలు. 6-00, 9-30

మరియు ప్రభాత్-నిజామాబాద్

-పూర్ణా పిక్చర్స్ రిలీజ్

ఫూల్ ఔర్ పత్తర్ లో

అదనపు ఆకర్షణ

యు. ఎస్. & యు. ఎస్. ఒకటి

పోప్ పర్యటన

ప్రభాత్-హైదరాబాద్

వేళలు గుర్తుంచుకోండి:

2-15, 5-30, 9-30

26వ మహత్తర వారం

శ్రీ దేవి ప్రొడక్షన్స్:

పరమానందయ్య శిష్యులు కథ

(తెలుగు

దర్శకత్వం: సంగీతం:

పి. పుల్లయ్య ఘంటసాల

కా॥ యన్.టి. రామారావు, పద్మశ్రీ పి. భానుమతి, యల్. విజయలక్ష్మి, శోభన్‌బాబు.

112వ రోజు

సాదర్-హైదరాబాద్

ఆటలు: 2-15, 6-00, 9-30

మరియు

భాస్కర్ సల్లోండ — భారత్ మహబూబ్‌నగర్

-పూర్ణా పిక్చర్స్ రిలీజ్

వేడు రేపు

ప్రతిరోజు ఉ॥ 11-30 గం.

ప్రత్యేక ఆట:

ప్రభాత్-హైదరాబాద్

మత్స్యయోగి

కా॥ ఎన్. టి. రామారావు,

కృష్ణకుమారి. రేలంగి, సుమతి

వేడే చూడండి — వేడే చూడండి

ఒ. పి. రాల్హన్స్:

ఫూల్ ఔర్ పత్తర్

(కుస్తుమన్ కలర్)

నిర్మాత, దర్శకుడు: ఒ. పి. రాల్హన్ — సంగీతం రవి

కా॥ మీనాకుమారి ధర్మేంద్ర, శశికళ, లలితాపవార్ మన్ మోహన్‌కృష్ణ. లీలాచిట్నీస్ వగైరా.

నౌరంగ్, ప్రభాత్, ఆషా — అజంతా

హైదరాబాద్ — సికింద్రాబాద్

రోజూ 3 ఆటలు: 2-45, 6-00, 9-30

ఆటల సమయాలలో అదనపు బుకింగ్ కలదు

ప్రభాత్‌లో పోప్ పాల్ పర్యటన ప్రత్యేక రీల్ ప్రదర్శింపబడును.

ఆటలు: 2-30, 6-00, 9-45

—మూవీస్ విడుదల

6వ సంయుక్త వారం

సీతారామాంజనేయ పిక్చర్స్ వారి:

సంగీతలక్ష్మి

కా॥ ఎన్. టి. రామారావు, ఎస్. వి. రంగారావు. వాణిశ్రీ భూషణం అమున, ఎల్. విజయలక్ష్మి సూర్యకాంతం, రమణారెడ్డి.

దర్శకత్వం: గిడుతూరి సూర్యం — సంగీతం: యస్. రాజేశ్వరరావు

కమల్ (హైదరాబాద్) — రాజేశ్వర్ (సికింద్రాబాద్)

ప్రతిరోజు 3 ఆటలు 2-45, 6-00, 9-30

మరియు రామా వరంగల్ — అశోక్ నిజామాబాద్ — నాగేశ్వర్ కొత్తగూడెం

—ఎస్. ఎస్. ఎ. పి. రిలీజ్

అమెరికా పైలట్ల యెడల హోచాయ్ మానవతా దృష్టి

యుద్ధ నేరస్తులుగా పైలట్లనుగాక, వారిని పంపిన జాన్సన్ ప్రభుత్వాన్ను విమర్శించాలంటే డా॥ హో

హోచాయ్, జూలై 23

యుద్ధ నేరస్తులు అమెరికా పైలట్లు కాదని వారిని పంపిన జాన్సన్ ప్రభుత్వమే అనీ, అమెరికా పైలట్లు వియత్నాం పౌరులను బాంబులతో చంపుతున్నారనీ డా॥ హో చిమిన్ పత్రికా విలేకరితో అన్నారు.

వియత్నాం ఉత్తర వియత్నామ్ అమెరికా పైలట్ యెడల మానవతా దృష్టితో వ్యవహరించి వదిలి ఇకముందు కూడా ఇలాగే వ్యవహరిస్తుందని డా॥ హో అన్నారు.

సోవియట్ దేశాల నుండి వలంటీర్లను పంపే విషయం ప్రస్తావనకు రాగా వారిని పంపుమని కోరలేదని వస్తుందో లేదో చెప్పలేమని డా॥ హో అన్నారు.

పట్టుబడ్డ అమెరికా పైలట్లను అమెరికా వాపసు చేసే విషయంలో ఉత్తర వియత్నాం ప్రభుత్వం ఆలోచించలేదని తెలియవస్తున్నది.

తమపై మానవతా దృష్టిని అమెరికావారు పెంపొందించుకోవలసి వస్తుందని, పైలట్లు ఉన్నా వారు బాంబులు వేయటం మానరని ఉత్తర వియత్నామ్ ప్రభుత్వ వర్గాలవారన్నారు.

టుంగ్స్‌టన్ లోహం 03%0 అన్వేషణ

ప్రయోగాత్మకంగా గని త్రవ్వకం పని ప్రారంభం

జైపూర్, జూలై 26

టంగ్స్‌టన్ లోహం పరిమాణం అత్యల్పమయ్యేది. అందుకే లోహం పరిమాణం బాగా అయితే తప్ప తేలుకోలేనిదై, రాజస్థాన్‌లో దేవానా అనేచోట గని త్రవ్వకం పని మొదలయింది. దేశం మొత్తం మీద టంగ్స్‌టన్ గనులలో ఇదే మొదటిది.

భూగర్భ పరిశోధనా సంస్థవారు, ఈ త్రవ్వకపనిని చేస్తున్నారు. కర్మాగార సంబంధమైన పనులు పరిపక్వమయిన ముడిలోహం లభిస్తుంది. ఈ గనిలోనించి రోజుకు యాభై టన్నుల ఖనిజాన్ని ప్రస్తుతపు అవసరం. ప్రయోగాత్మకంగా ప్రారంభించిన ఈ త్రవ్వకం పని, క్రమేణా, పుంజుకుని బాగా భారీ ఎత్తున జరిగే దురవస్థకు దారితీయగలదనీ భావిస్తున్నారు.

"వోల్ ఫ్రామ్" "షీలైట్" అనే రెండురకాల ఖనిజాల రూపంలో టంగ్స్‌టన్ లభిస్తుంది పొదారంగా. అయితే ఈ ఖనిజాలు చోట ఎంతెత ఖనిజం లభ్యమయ్యేది ఇంకా అంచనా తేల్చవలసి వున్నది.

ఇప్పట్లో, పాలివా అరవైలయిదు టన్నుల టంగ్స్‌టన్, దేశంలో వాడకం అవుతూంది. అయితే బ్రిటన్‌లోని గనులనుంచి మూడు టన్నుల లోహం మాత్రమే లభిస్తున్నది. మిగిలినది దేశాలనుంచి దిగుమతి చేసుకోవలసి వస్తున్నది.

"హోం గార్డులకు సౌకర్యాలు"

అయ్యా!

రాజధాని నగరంలో దాదాపు 2 వేలకు పైగా హోంగార్డులు ఉన్నారు. వీరిలో రక్షణ హోంగార్డులుగలవారు ఉన్నారు. కాని వీరికి సరిపోవు సౌకర్యాలు ఏమీ లేవనటంలో సందేహమేమీ లేదు. ప్రస్తుతం ప్రతి హోంగార్డు పెరేడుకు ఒక రూపాయి మాత్రమే ఇస్తున్నారు. ఈ స్వల్పమయిన (బత్తా) డబ్బులు యూనిఫారం, డ్రెస్ తయారు చేసుకోవటానికైనా సరిపోవుట లేదు. పైగా మెటల్ పాలిష్, బూట్ పాలిష్ మొదలయినవి స్వయంగా కొనుక్కోవాలి.

ఆరుమాసాలు గడిచిన ప్రతి హోంగార్డునకు వారానికి ఒక దినం చొప్పున నెలకు 4 పెరేడ్లు యుండును. కాబట్టి నెలకు 4 రూపాయలే లభించును. ఈ అతిస్వల్పమయిన (బత్తా) డబ్బులు రెండు మూడు మాసాలు గడిచిపోయినను లభించుటలేదు. రాష్ట్రపోలీసులకు ఇచ్చు మాదిరి హోంగార్డు లందరికీ బెల్ట్ పాలిష్ బూట్ పాలిష్ మొదలగునవి ఉచితంగా సరఫరా చేయాలి. నిరుద్యోగులయిన హోంగార్డులకు "ట్రాఫిక్" ఉద్యోగాలు ప్రవేశపెట్టి వందలకు పోలీస్ కమీషనర్ శ్రీ ప్రకాశ్ నారాయణ్ గారు అధిక దరాలు తెలుపుకొంటున్నాము. ఇటీవలే ఇచ్చిన 2 రూపాయల బత్తా రెండు మూడు మాసాలు గడిచిపోయినను లభించుటలేదు. వీరి వలన నిరుద్యోగులయిన హోంగార్డులకు ఊహించలేని ఇబ్బందులు కలుగుచున్నవి. మరియు మార్చి 66 లో వర్ధమానిక్కాపరీక్షకు కూర్చున్న కొందరి హోంగార్డులకు పరీక్ష ఫీజులు 4 మాసాలు గడిచిపోయినా ఇంతవరకు కమియు తెల్పలేదు. వీరి విషయమైకూడ కమీషనర్ గారు తగు చర్యలు గయికొనగలరని విజ్ఞప్తి చేస్తున్నాము.

హోంగార్డులు దేశసేవకై వెనుకాడకుండుటకై అర్థికంగాను, వేరే ఇతర అన్ని సౌకర్యాలు కల్పించడం ద్వారాను తోడ్పడి ప్రోత్సహించాలి.

కొందరు హోంగార్డులు
దివిజన్-2

బ్రిటన్‌లో ధరలూ, అద్దాయాల కిధాసం

కట్టుదిట్టంగా అమలు జరుపుటకు నూతన శాసనం

లండన్, జులై 26

ఉత్పత్తి ధరలు అదాయం పెరగకుండా నిర్బంధపరచి కట్టుదిట్టంగా అమలు జరపడానికి ఉద్దేశించిన శాసనం వివరాలను బ్రిటిష్ ప్రభుత్వం విస్తృతంగా వెల్లడి చేసింది.

ఫిబ్రవరిలో తమ ప్రకటించిన ఉద్దేశ్య, పార్లమెంటు రద్దయిన కారణంగా నిలిచి ప్రవేశపెట్టలేక ఈ శాసనంలో ప్రభుత్వం పునరుద్ధరించింది. అప్పుడు సంకల్పించిన ప్రత్యేక అధికారాలను చలాయించాలని ప్రభుత్వం ఇప్పుడు కూడా సంకల్పించినది.

ఈ అధికారాలు వినియోగించి, ధరలను ఎక్కువ చేయడంలేదా, అధిక వేతనాలను కోరడంలేదా తగినంత ముందుగా తెలియజేయవలసినదిగా ఆర్థిక వ్యవహారాలమంత్రి శ్రీ జార్జ్ బ్రౌన్ ఆదేశించవచ్చు. అధిక ధరలూ, వేతనాల పెరుగుదలను ధరలూ-అదాయాలమండలి పరిశీలించడానికి వీలుగా వాటిని తెలియచేయవలసి వస్తుంది.

ఈ ఆదేశాన్ని ఉల్లంఘించినవారికి జరిమానాలను విధించవచ్చు మండలి నిర్ణయంలో ఉన్న అవార్డును అమలు జరిపి యజమానులకూ, అట్టి అవార్డును అమలు జరుపవలసినదిగా యజమానులపై ఒత్తిడిచేసే పనికాకి, పెంచిన ధరలను తొలగించకూడా యీనిబంధన వర్తించుతుంది.

స్తంభింపజేయుట

ఈ పద్ధతులను అమలు జరిపేందుకు అవసరమయ్యే ఉత్తరవులను పార్లమెంటు ఆమోదించవలసి వస్తుంది. ఈలోగా పునరుద్ధరించిన ఒక పాత పార్లమెంటు ఆమోదించే ఉత్తరువులు 12 నెలలు అమలులో ఉంటవి. అట్టి ఉత్తరవులను ఆమోదించవలసి నదిగా పార్లమెంటును కోరేముందు ఇటీవలగురించి అందుకు సంబంధించిన సంఘాలతో సంప్రతింపులు జరుపవలసి వస్తుంది. ఆర్థిక వ్యవహారాల మంత్రికి ఉంటుంది.

ఈ ధరల విషయంలో ఇప్పటి శాసనం ఫిబ్రవరిలో ప్రభుత్వం పరిశీలించిన ప్రధాన విషయం బోలిఉన్నది. ఆదేవిధంగా ధరలూ-ఆదాయాల మండలి చట్టం ప్రకారం ఏర్పడిన సంస్థగా యీ శాసనం పనిచేయుతుంది.

పరిశ్రమలలోని ఉత్పత్తిదారులు, ఆర్థిక వ్యవహారాలతో సంబంధపడ్డ శిక్షధరలూ ఆదాయాల మండలి ఏర్పడింది అయితే విచారణకు సాక్షులను పిలిపించే అధికారం చట్టంప్రకారం మండలికి ఇప్పుడు లేదు. ఆచరణలో ఇదొక పెద్ద ఇబ్బందిగా కనిపించకపోయినప్పటికీ మండలి చేసే పని ప్రాముఖ్యం దృష్ట్యా, దానికి తగిన సహకారం లభించే విధి చూపించకపోవడం వ్యాయంకాదని ప్రభుత్వం భావించి ఇప్పుడు ఈ యేర్పాటుచేసినది.

మండలి పరిశీలనకు ప్రభుత్వం ఏయే అంశాలను పంపించేదీ ఈ కొత్త శాసనం నిర్వచించుచున్నది.

కంపెనీలు ప్రకటించే డివిడెండ్లను ఎక్కువ చేయదలిస్తే ఆ విషయము ముందుగా ప్రకటించాలి. అట్లా ప్రకటించకపోతే జరిమానా విధించవచ్చును. ఈ కొత్త శాసనంలోని కొత్త అంశాలలో ఒకటి.

ఈ కొత్త శాసనంమీద వచ్చే రెండు వారాలలో పార్లమెంటులో చర్చ జరుగుతుంది.



ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ ఘుము సైక్లిస్ట్ శ్రీ టి హయగ్రీవాచారి ఈనెల 28వ మర్యాదగిరి (హయాత్‌నగర్ సమితి)లో ఒక గంధాలయ భవన ప్రారంభోత్సవ సందర్భంలో అధ్యక్షోపన్యాసమిస్తున్న దృశ్యం.



నిజామాబాద్

857.1 మీ (840 కిలోసైకిళ్)

ఉ॥ 6-00 వందేమాతరం, సుప్రభాతం, భక్తిగీతాలు, 6-10 భక్తిరంజని, 6-40 అం॥బా, 6-45 మాతృమూర్తులారా, 6-50 ఇదీ గోష్టి, 7-00 తె॥బా, 7-15 వి॥ రామకృష్ణశాస్త్రి 7-45 నగిన శిశువు, దేశభక్తి గీతం 8-00 అం॥బా, 8-15 హిం॥బా 8-30 అన్నవరపు రామస్వామి: పయొలిన్ 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 11-45 మాధ్యమిక పాఠశాలకు, 12-05 గానసుధ, 12-15 వార్తలు-వ్యాఖ్యలు, 12-30 కార్మికులకార్యక్రమము, 1-00 అన్నవరపు రామస్వామి; పయొలిన్ 1-30 అం॥బా, 1-40 హిం॥బా, 1-50 తె॥బా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 5-30 స్టూడియో ప్రకటనలు 5-35 గ్రామీణుల, బాలవిహార్ 6-00 అం॥బా, 6-05 వాద్యబృందం, 6-15 ప్రాంతీయ వార్తలు, 6-25 ప్రసక్తాంశము, 6-30 పంటసీమలు, 7-00 తె॥బా, 7-15 దీక్ష, 7-25 ముఖ్య ప్రకటనలు, విరామసంగీతం 7-30 చతురంగం రూపకం 7-45 రాగం తానం, పల్లవి 8-30 మ్యాట్ రిల్ 8-40 చిత్రగీతరంగిణి. 8-15 పార్లమెంటులో నేడు, 9-00 అం॥బా, 9-15 వ్యాఖ్యానం, 9-20 విరామ సంగీతము, 9-30 అఖిలభారత నాటక కార్యక్రమము (తెలుగు) మద్రాసు నుండి రిలే, 10-30 అం॥బా. 10-35 వాతావరణ సూచన, జాగరణమస, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

గురువారము జులై 28

405.4 మీ (740 కిలోసైకిళ్)

ఉ॥ 6-00 వందేమాతరం, కార్యక్రమ వివరణ, 6-10 భక్తిరంజని 6-40 అం॥బా, 6-45 మాతృముఖత, 6-50 వాద్య గోష్ఠి విజయవిద్యాంసులు 7-00 తె॥బా, 7-15 విజయవాడ వలె. 7-45 మగం సంగీత; 8-00 అం॥బా, 8-15 హిం॥బా 8-30 విజయవాడ వలె 9-0 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

11-45 మాధ్యమిక పాఠశాలకు 12-05 ప్రసారసమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 శ్రీలకు (తిర్దూ) 1-30 అం॥బా, 1-40 చిత్రపథ్ పే 1-50 తె॥బా, 2-00 వాతావరణ సూచన. లలిత సంగీత, 2-10 ఉషా, 2-20 శంకర్‌రావు పీ పూర్ణిక్: వీణువు 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 5-50 స్టూడియో ప్రకటనలు. 5-55 విజయవాడ వలె 5-55 అం॥బా, 6-05 ప్రాంతీయ వార్తలు (తిర్దూ) 6-15 ప్రాంతీయ వార్తలు 6-25 ప్రసక్తాంశం 6-30 వాణిజ్య పాయిక విషయాలు 7-00 తె॥బా. 7-15 దీక్ష, 7-25 ముఖ్య ప్రకటనలు, విరామ సంగీతం 7-30 చతురంగం 7-50 రాగం తానం, పల్లవి: విజయవాడ నుండి రిలే) 8-30 మ్యాట్ రిల్ 8-40 లలిత సంగీతము 8-55 పార్లమెంటులో నేడు, 9-00 అం॥బా, 9-15 అఖిలభారత నాటక కార్యక్రమము (తెలుగు) (మద్రాసు నుండి రిలే, 10-30 అం॥బా. 10-35 వాతావరణ సూచన, జాగరణమస, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

89.42 మీ (8365 కిలోసైకిళ్)

(హైదరాబాద్ మాత్రమే)

ఉ॥ 6-00 హైదరాబాదు ఎ వలె 7-45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కిలోసైకిళ్)

8-00 హైదరాబాద్ ఎ వలె. 9-00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసైకిళ్)

(హైదరాబాద్ మాత్రమే)

11-45 హైదరాబాదు ఎ వలె 12-05 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె: 1-00 ఎ॥ మద్దులేబస్సు 1-30 హైదరాబాదు ఎ వలె 2-10 ఎ॥ మద్దులేబస్సు 2-20 హైదరాబాదు ఎ వలె 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసైకిళ్)

సా॥ 5-30 హైదరాబాదు ఎ వలె 7-00 తె॥బా. 7-15 హైదరాబాదు ఎ వలె 9-15 వ్యాఖ్యానము 9-20 విరామ సంగీతం. 9-30 హైదరాబాద్ ఎ వలె. 10-35 వాతావరణ సూచన జాగరణమస ప్రసార సమాప్తి.

నగరంలో కేంద్ర ప్రభుత్వోద్యోగుల "తాత్కాలిక సహాయ దినం"

హైదరాబాదు జులై 16

జంటనగరాలలోని కేంద్రప్రభుత్వోద్యోగులు నేడు "తాత్కాలిక సహాయ దినం" జరిపారు. ఆయా ఆఫీసులముందు ప్రదర్శనలు ఊరేగింపులు, బహిరంగసభలు చేశారు. ఉద్యోగులు బ్యాడ్జీలతో ఆఫీసులకు హాజరయ్యారు. పెరుగుతున్న జీవన వ్యయానికి అందుకనే దుకు తాత్కాలిక సహాయముగా కేంద్రప్రభుత్వోద్యోగులపై ప్రభుత్వం వత్తిడిమేరకు కొన్ని నిధులను మంజూరుచేయాలని కోరుతూ పైదినం జరిపారు.

నిజామాబాదు, హైదరాబాదులో జరిగిన రెండు సమావేశాలలో కార్మిక సంఘాల వాయకులు కొందరు ప్రసంగించారు.

లేగుపేట విమానాశ్రయం వద్ద పౌరసంఘాల యాన కార్యోద్యోగులు, 20 మంది పైగా ఎయిర్ చెన్నాల్ బిల్డింగ్‌కు దూరంగా ప్రదర్శనలు జరిపారు. పౌర ఉద్యోగుల సంఘము స్థానిక యూనిట్ అధ్యక్షులు శ్రీ పి. రామన్, కార్యదర్శి శ్రీ పి.వి.ఆర్. కట్టి ప్రసంగించారు.

భారతీయ వైద్యం యెడల ప్రభుత్వ సవతి తల్లి ప్రేమ

హైదరాబాదు జులై 26

భారతీయ వైద్యం యెడల ప్రభుత్వము సవతి తల్లి ప్రేమను చూపుతున్నట్లు ఆయా శాఖలకు కేటాయించిన సొమ్ము దానిని ఖర్చు చేసిన విధానాన్నిబట్టి తీసికొనవలసుతున్నది.

నగరంలోని ఆయుర్వేద వైద్యశాలకు 1964-65 సంవత్సరానికి రు.1.43 లక్షలు కేటాయించితే రు.1.24 లక్షలు మాత్రమే ఖర్చు చేశారు వరంగల్, నిజామాబాద్ ఆయుర్వేద వైద్యశాలలకు కేటాయించిన సొమ్ముకూడా ఇలాగే మిగిలి చలరింది.

యూనాని వైద్యానికి కేటాయించిన సొమ్ములో కూడా కొంత మిగిలించబడింది.

ప్రకృతి వైద్యం వంటి మరికొన్ని రకాల భారతీయ వైద్యాల అభివృద్ధికి కేటాయించిన రు.8.78 లక్షలలో రు.61,043 మాత్రం ఖర్చు చేయటం మరీ దారుణంగా కనుపిస్తున్నది.

పురపాలకసంఘ కార్యాలయము నిజామాబాద్

నెం: 2527 తేది: 19-7-1966

టెండర్ నోటీసు

పురపాలక సంఘంచే స్టేషన్‌రోడ్ యందు మాతనముగా నిర్మింపబడిన పాపును 1-8-1966 తేదీ నుండి గాని లేక స్వాధీనపరచుకున్న తేదీ నుండి గాని 5 సంవత్సరములకొరకు అద్దెకు ఇవ్వబడును కావలసినవారు ముసిసిపల్ ప్రెజరీలో రు 20/- డిపాజిట్టుతీసి అమరట్టి నదరు రసీదును వారి టెండరుతో జతపరచి కార్యాలయమునకు 30-7-1966 తేదీ సా॥ 8.00 గంటలకు గాని లేక అంతకుముందుగాని అందునట్లు పంపవలెను. సాధారణముగా పెద్దమొత్తపు టెండరు అంగీకరింపబడును.

టెండర్లు 30-7-1966 తేదీ సా॥ 4-00 గంటలకు తెరువబడును

టెండరుఫారములు, కిరాయి పరకులు, మరియు మిగతా వివరములు, పురపాలక సంఘ కార్యాలయమునుండి కార్యాలయము పనిచేయు రోజులలో పొందగలరు.

గమనిక - సారంగపూర్ మరియు వాగారం వద్ద యున్న అక్వాయిస్ కారియర్స్ కూడ అదేరోజున కిరాయికి యివ్వబడును. గనుక వీటికి కూడ అదేరోజున టెండర్లు యివ్వవలెను.

సం॥ × × ×

కార్యదర్శి అండ్ స్పెషల్ ఆఫీసర్,
మునిసిపల్ కౌన్సిల్,
నిజామాబాద్.

29-7-66 శుక్రవారం
సా॥ 3-30 కు విడుదల

పూర్తి కుటుంబానికి వినోదమిచ్చే చిత్రం

దిడ్రమ్స్ ఆఫ్ డెస్టినీ

(ఉస్టుమన్ కలర్)

నటరాజ్

సికింద్రాబాద్

ఆటలు: 3.30, 6-40, 9 30

అద్భుతాకర్షణ:
రష్యా కార్టూన్ 2 రీల్స్
కాటమ్ ఆఫ్ ఓషన్ 2 రీల్స్

నేడే చూడండి: నేడే చూడండి:



బసంత్ హైదరాబాద్ | అలంకార్ సికిందరాబాద్ | శ్రీనివాస్ వరంగల్

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9 30

ఆటల సమయములయందు అడ్వాన్సు బుకింగ్ కలదు.

Edited printed and published by M. Narothama Reddy M.A. for the Golkonda publications, Ltd at Golkonda printing press Hyderabad (A.P.)

29-7-66 శుక్రవారం 11-30 గం॥ విడుదల

హిట్ పాటలు, కడుపుబ్బ నవ్వించే హాస్యంతో
ఆకర్షణీయ సన్నివేశాలు గల చిత్రం

శక్తి ఫిలిమ్స్:

సావన్-కి-ఘుటా

(ఈస్టుమన్ కలర్)

తా॥ మనోజ్‌కుమార్, శర్మిలాటాగూర్ ముమ్తాజ్ ప్రాణ్, పద్మన్, మధుమతి.

నిర్మాత, దర్శకుడు: శక్తిసామంత | సంగీతం: ఓ. పి. నయ్యర్

లిబర్టీ హైదరాబాద్ | ప్రకాశ్ హైదరాబాద్ | మినర్వా సికింద్రాబాద్

శుక్ర, శని, ఆదివారం 4 ఆటలు: 11-30, 3 00, 6-15, 9-30

నేడే అడ్వాన్సు బుకింగ్ ప్రారంభం

లిబర్టీ: ఉ॥ 11-00 నుండి 1-00 మరియు ఆటల సమయములలో

ప్రకాశ్ మరియు మినర్వా: ఆటల సమయములలో మాత్రమే.

—శ్రీ సినీ కార్పొరేషన్ రిలీజ్

29-7-66 శుక్రవారం 2-30కు మ్యాట్నీతో విడుదల

సంగీత శృంగారాలతో మలచబడిన వినూతన పాత్రపోషణ, వినూతన భావవిధానంగల మనోహర చిత్రం

ఎ. వి. ఎమ్స్:

సర్వర్ సుందరం

(తెలుగు)

దర్శకత్వం: కృష్ణన్ పంజు | సంగీతం: పి మర్తి

తా॥ కె. ఆర్. విజయ (పరమానందయ్య శిష్యుల కథ ఖ్యాతి), ఎస్ వి రంగారావు, హాస్యనటశిఖర్తి థాయ్‌వగేమ్.

సాగర్ హైదరాబాద్ * అంజలి సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2 30, 6-0 , 9-30

—పూర్ణా పిక్చర్స్ రిలీజ్